ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.04.2026 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల మధ్య దేశంలో అన్ని రకాల పంటల విత్తనాలు తగినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం ఈరోజు భరోసా ఇచ్చింది.
2. అస్సోం, కేరళ పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముమ్మరమైంది.
3. జాతీయ విద్యా విధానం (NEP) దార్శనికతకు అనుగుణంగా కంప్యూటేషనల్ థింకింగ్ (CT) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)లను భారతీయ భాషలలో ప్రవేశపెట్టాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పిలుపునిచ్చారు.
4. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకానా స్టేడియంలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ - ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడుతుంది.

**REV INTERS MINISTERIAL BRIEFING:**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల మధ్య దేశంలో అన్ని రకాల పంటల విత్తనాలు తగినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం ఈరోజు భరోసా ఇచ్చింది. న్యూఢిల్లీలో జరిగిన పశ్చిమాసియా పరిణామాలపై అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ మణిందర్ కౌర్ ద్వివేది మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా 185 లక్షల క్వింటాళ్లకు పైగా ఖరీఫ్ పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కోసం ప్రారంభ నిల్వగా 46 శాతం ఎరువులు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని, వ్యవసాయ రసాయనాలు కూడా తగినంత మొత్తంలో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. బయోపెస్టిసైడ్లు ఇతర సుస్థిర పద్ధతులను ప్రోత్సహించాలని రాష్ట్రాలను కోరినట్లు డాక్టర్ కౌర్ చెప్పారు. టమోటా, ఉల్లి బంగాళదుంప వంటి ప్రధాన పంటల ధరలు హోల్ సేల్

స్థాయిలో మెరుగుపడుతూ నియంత్రణలోనే ఉన్నాయని ఆమె వివరించారు.

**BYTE … MANINDER KAUR DWIVEDI**

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ అసంగ్బా చుబా ఆవో మాట్లాడుతూ... దేశీయ మార్గాల్లో నడిచే దేశీయ విమానయాన సంస్థలకు విమాన ఇంధన (ATF) ధరలపై 25 శాతం పరిమిత పెంపును అమలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని విమానయాన పరిశ్రమ స్వాగతించిందని తెలిపారు. పశ్చిమాసియాలో అంతరాయాల కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు అపూర్వమైన ధరల పెరుగుదలను ఎదుర్కొంటున్న తరుణంలో, ఈ చర్య కీలక ఉపశమనాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. దీనివల్ల భారతీయ విమానయాన సంస్థల దేశీయ నిర్వహణ ఖర్చులు అదుపులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మాట్లాడుతూ, ప్రస్తుతం దేశంలో ముడిచమురు నిల్వలు సరిపడా ఉన్నాయని చెప్పారు. వచ్చే రెండు నెలల వరకు తగినంత ముడిచమురు సరఫరా ఉండేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, దేశంలోని రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని ఆమె తెలిపారు. రిటైల్ అవుట్‌లెట్లలో ఎక్కడా ఇంధన కొరత నివేదికలు అందలేదని, అంతర్జాతీయ ధరల హెచ్చుతగ్గుల నుండి దేశీయ వినియోగదారులను రక్షించడానికి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌లపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని, తద్వారా ధరలు పెరగకుండా చర్యలు తీసుకున్నామని ఆమె వివరించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఇప్పటివరకు 1,171 మంది భారతీయుల తరలింపులో సహాయం చేసిందని తెలిపారు. వీరిలో 818 మంది విద్యార్థులు భూ సరిహద్దుల ద్వారా ఇరాన్ నుండి అర్మేనియా అజర్‌బైజాన్‌లకు చేరుకున్నారని, అక్కడి నుండి విమానాల్లో భారత్‌కు తిరిగి వస్తున్నారని ఆయన చెప్పారు. వీరిలో 977 మంది అర్మేనియాలోకి, 194 మంది అజర్‌బైజాన్ లోకి ప్రవేశించారని జైస్వాల్ వివరించారు.

NSD

**PM ASSAM DEVELOPMENT:**

అస్సాం, కేరళ పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముమ్మరమైంది. అస్సాంలోని 126 నియోజకవర్గాలు, కేరళలోని 140 స్థానాలు 30 మంది సభ్యులు గల పుదుచ్చేరి అసెంబ్లీకి ఈ నెల 9వ తేదీన ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ప్రధానమంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు నరేంద్ర మోదీ ఈరోజు అస్సాంలోని గోగాముఖ్ బిశ్వనాథ్‌లలో జరిగిన ర్యాలీలలో ప్రసంగించారు. గోగాముఖ్‌లో మోదీ మాట్లాడుతూ... గత పదేళ్ల అస్సాం ఎన్‌డిఎ పాలనలో రాష్ట్రం గణనీయమైన పురోగతిని సాధించిందని అన్నారు.

**BYTE ... MODI**

మరోవైపు, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఈరోజు అస్సాం పర్యటనలో భాగంగా బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. శివసాగర్ జిల్లాలో ప్రియాంక మాట్లాడుతూ... పెరుగుతున్న జీవన వ్యయం పౌరులపై పెను భారాన్ని మోపుతోందని విమర్శించారు బిజెపి విధానాలు ప్రజలకు వ్యతిరేకమైనవని అభివర్ణించారు.

NSD

**PRADHAN- AI CT CURRICULUM LAUNCH:**

జాతీయ విద్యా విధానం (NEP) దార్శనికతకు అనుగుణంగా కంప్యూటేషనల్ థింకింగ్ (CT) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)లను భారతీయ భాషలలో ప్రవేశపెట్టాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు కంప్యూటేషనల్ థింకింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాఠ్యప్రణాళికను ప్రారంభించిన మంత్రి, ప్రస్తుతం ఈ పాఠ్యప్రణాళిక ఆంగ్లంలో ఉన్నప్పటికీ, కాలక్రమేణా దీనిని స్థానిక భాషల్లోకి మార్చాలని నొక్కి చెప్పారు. భారతదేశానికి ఉన్న మేధో సంపత్తి జ్ఞానాన్ని సమర్థవంతంగా స్థానికీకరించగల సామర్థ్యం వల్ల త్వరితగతిన మార్పులకు అనుగుణంగా మారగల శక్తి మనకు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రాచీన భారతదేశ మేధో సంప్రదాయాన్ని గుర్తు చేస్తూ, ఆర్యభట్ట మాధవ వంటి గణిత శాస్త్రవేత్తలు తమ మాతృభాషల్లోనే ప్రాథమిక సిద్ధాంతాలను అభివృద్ధి చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ వారసత్వం AI వంటి ఆధునిక జ్ఞాన వ్యవస్థలను ప్రాంతీయ భాషల్లో అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోందని ఆయన అన్నారు.

NSD

**CENTRAL ARMED POLICE FORCES**

సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) బిల్లు, 2026ను రాజ్యసభ ఈరోజు వాయిస్ ఓట్ (మౌఖిక ఓటు) ద్వారా ఆమోదించింది. సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్‌లోని గ్రూప్-A జనరల్ డ్యూటీ అధికారులు ఇతర అధికారుల నియామకం సేవా నిబంధనలను నియంత్రించే లక్ష్యంతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ గత వారం ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అదేవిధంగా, లోక్‌సభ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026ను ఆమోదించింది. ఇది ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014ను సవరిస్తుంది. ఈ సవరణ ద్వారా అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా గుర్తించి, దానికి చట్టబద్ధమైన హోదాను కల్పించారు.

NSD

**KISHAN REDDY:**

అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అధికారికంగా ప్రకటించే ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ సవరణ బిల్లు 2026 కు కేంద్ర మంత్రి తన మద్దతును తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభినందనలు తెలుపుతూ... రెండు తెలుగు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందాలనేది తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ఇందుకు తాము కట్టుబడి ఉంటామని తెలిపారు. దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ చేసిన నిర్లక్ష్యం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు.

బైట్ ... కిషన్ రెడ్డి

**NSD**

**REV LS - JAN VISWAS BILL:**

లోక్‌సభ ఈరోజు జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు, 2026ను పరిశీలన ఆమోదం కోసం చేపట్టింది. జీవన సౌలభ్యం వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని పెంపొందించడానికి, విశ్వసనీయ పాలనను మరింత బలోపేతం చేసే దిశగా కొన్ని చట్టాల్లోని నేరాలను నేరరహితం చేయడానికి హేతుబద్ధీకరించడానికి ఈ చట్టం ఉద్దేశించబడింది. ఈ బిల్లు చిన్నపాటి నేరాలను నేరరహితం చేయడమే కాకుండా, నేరానికి తగినట్లుగా జరిమానాలు అపరాధ రుసుములను సవరించే చర్యలను అమలు చేస్తుంది. దీని ద్వారా 23 మంత్రిత్వ శాఖల పరిధిలోని 79 కేంద్ర చట్టాలను

సవరించాలని ప్రతిపాదించారు.

**NSD**

**IPL:**

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకానా స్టేడియంలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ - ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా నిన్న ముల్లాన్‌పూర్‌లోని మహారాజా యదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ - గుజరాత్ టైటాన్స్ పై 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**NSD**

**SAFF**

మాల్దీవుల్లో జరుగుతున్న సాఫ్ (SAFF) అండర్-20 ఛాంపియన్‌షిప్ సెమీ-ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ఈ రాత్రి 9 గంటలకు భూటాన్‌ను ఎదుర్కోనుంది. మంగోలియాలోని ఉలాన్‌బాటర్‌లో జరుగుతున్న ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు సచిన్ సివాచ్, విశ్వనాథ్ సురేష్ నేడు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

**NSD**

**GAURAV EP-I 01.04.2026**

**REV INTER MINISTERIAL BRIEFING**

The Government today assured that the seeds of all types of crops are sufficiently available in the country amid the West Asia Conflict. Addressing the Inter Ministerial Meeting on Recent Developments in West Asia in New Delhi, Additional Secretary of Department of Agriculture and Farmers Welfare, Dr Maninder Kaur Dwivedi informed that over 185 lakh quintals of Kharif crops seeds are available across the country. She also said that 46 percent of fertilizers already available as the opening stock for current Kharif season. The Additional Secretary further said that sufficient quantity of agrochemicals is also available in the country. Dr Kaur said that the states have also been asked to encourage biopesticides and other sustainable methods. She said that the prices of the top crops including tomato, onion, and potato, are in the range with an improving trend at the wholesale level

**(BYTE- Maninder Kaur Dwivedi)**

Joint Secretary in the Ministry of Civil Aviation, Asangba Chuba Ao informed that the aviation industry has welcomed the Government's decision to implement the limited increase of 25 percent on aviation turbine fuel prices for domestic schedule carriers on domestic routes. He added that this measure provides critical relief as global energy markets face unprecedented surges due to the disruptions in West Asia. He said, this intervention will ensure that the domestic operational costs of Indian carriers remain manageable.

**(BYTE- ASANGBA CHUBA AO)**

Joint Secretary at the Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma said that country's crude inventory is currently sufficient. She said that the Government has made arrangements to ensure adequate crude supply for the next two months. The Joint Secretary also informed that country's refineries are operating at optimal capacity, and no instances of fuel shortages have been reported at retail outlets. She noted that to shield domestic consumers from international price volatility, the Government has reduced excise duty on petrol and diesel so that consumers are protected and prices do not rise.

**(Byte- Sujata Sharma)**

External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said that the Indian Embassy in Tehran has so far assisted 1 thousand 171 Indians in their movement. This includes 818 students who exited Iran via land borders into Armenia and Azerbaijan and are returning to India by air. He said that out of these, 977 have crossed over into Armenia and 194 into Azerbaijan.

**(BYTE- RANDHIR JAISWAL)**

**SHIVANG/BHANU/1701 HRS**

**PM ASSAM CAMPAIGNING:**

Campaigning has intensified for Assembly elections in Assam, Keralam and Puducherry. Single phase polling for 126 constituencies in Assam, 140 seats in Keralam and 30-member Puducherry assembly will be held on the 9th of this month. Prime Minister and Senior BJP leader Narendra Modi addressed rallies at Gogamukh and Biswanath in Assam today. Speaking at Gogamukh, Mr. Modi said that in the last ten years of NDA rule in Assam, the state has witnessed significant progress.

**[S/B-PM ASSAM DEVELOPMENT-21 SECS]**

Senior Congress leader Priyanka Gandhi Vadra addressed public meetings during his day-long visit to Assam today. Speaking in Sivasagar district, Priyanka said rising living costs are burdening citizens and termed the BJP's policies anti-people.

**GAURAV EP-I 01-04-2026**

**PRADHAN- AI CT CURRICULUM LAUNCH**

Union Education Minister Dharmendra Pradhan has called for introducing

Computational Thinking (CT) and Artificial Intelligence (AI) in Indian languages, aligning with the vision of the National Education Policy (NEP). Launching the Computational Thinking and Artificial Intelligence Curriculum for Classes III to VIII in New Delhi, the Minister stressed that while the curriculum has been introduced in English, it must eventually be localized. Mr Pradhan noted that India has the capacity to adapt quickly due to its intellectual diaspora and ability to localize knowledge effectively. He also highlighted India's historical intellectual tradition, mentioning mathematicians like Aryabhatta and Madhav, who developed foundational ideas in their native languages. He said this legacy reinforces the need to democratize modern knowledge systems like AI in regional languages.

**S/B- DHARMENDRA PRADHAN IN GNR MAIL**

The Minister also advised the National Council of Educational Research and Training (NCERT) to coordinate with state bodies to translate and implement the curriculum across languages within the academic year. Speaking on the occasion, Minister of State for Education Jayant Chaudhary said that the newly launched Computational Thinking and Artificial Intelligence curriculum will be introduced in Central Board of Secondary Education schools across the country. He added that the initiative aligns with the National Education Policy's focus on innovative pedagogy and early exposure to emerging technologies.

**S/B- JAYANT CHAUDHURY IN GNR MAIL**

Developed by the Central Board of Secondary Education, the CT and AI curriculum aims to introduce foundational digital and analytical skills to students from Classes III to VIII, integrating emerging technologies into school education at an early stage.

**PRIYA/1819HRS**

The Rajya Sabha today passed the Central Armed Police Forces (General Administration) Bill, 2026 with a voice vote. The bill aims to regulate the general rules governing the recruitment and conditions of service of Group A General Duty Officers and other officers in the Central Armed Police Forces. The Lok Sabha has passed the Andhra Pradesh Reorganisation (Amendment) Bill, 2026. It amends the Andhra Pradesh Reorganisation Act, 2014. It accords statutory status to Amaravati as the sole capital of Andhra Pradesh.

**GAURAV : HC** **EPP** **01.04.2026**

**REV LS - JAN VISWAS BILL**

Lok Sabha has taken up the Jan Vishwas (Amendment of Provisions) Bill, 2026 for consideration and passing. The legislation amends certain enactments for decriminalising and rationalising offences to further enhance trust-based governance for ease of living and doing business. The bill will decriminalise minor offences and implement measures such as revising fines and penalties proportionate to the offence. It proposes to amend 79 Central Acts administered by 23 Ministries. A total of 784 provisions are being proposed to

be amended, out of which 717 provisions are being decriminalised to foster ease of doing business, and 67 provisions are being proposed to facilitate ease of living. Initiating the discussion, Chamala Kiran Kumar Reddy of Congress said, this Bill claims to decriminalise multiple laws, but in reality, it will increase corruption. He said that the bill does not strengthen public trust and fails to address deeper structural issues. Mr Reddy said that diluting criminal penalties will not improve the ease of doing business. He claimed that the Bill removes imprisonment for those manufacturing and selling fake medicines and fraudulent cosmetics.

Tejasvi Surya of BJP said, this bill will improve both ease of doing business and ease of living. He lauded the government, saying it has brought forward the largest decriminalisation exercise in independent India's history. Mr Surya said that, with this single piece of legislation, the government is decriminalising over one thousand minor offences. He said, this is not just a reform, but a model for the rest of the world to follow. Mr Surya added that the Jan Vishwas Bill is not merely about numbers, but it reflects a fundamental philosophical shift from distrust to trust, and a regulator to a facilitator, which is the foundation of building a Vikshit Bharat. Devesh Chandra Thakur of JDU said the Bill will inspire people to not commit any offence. He said it has come as a relief to many people and it will also curb corruption.

Shiv Sena (UBT)'s Arvind Ganpat Sawant said government should also bring initiatives for the undertrials in Indian jails. NK Premachandran of RSP, Hanuman Beniwal of RLP, Priya Saroj of Samajwadi Party also participated in the debate. The discussion is underway.

**<><>DIPENDRA/SUPARNA/ANUPAM/SANJEEV/1742 hrs**

In Asian Boxing Championships, Indian boxers Sachin Siwach and Vishvanath Suresh advanced to the quarterfinals in Ulaanbaatar, Mongolia today. In IPL Cricket, Hosts Lucknow Super Giants will take on Delhi Capitals from 7:30 this evening. In Football, defending champions India will face Bhutan in the semi-final of the SAFF Under 20 Championship in the Maldives at 9 PM tonight.